RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 04 -01 - 2024
సంపుటి: 1 | సంచిక : 230 | పేజీలు : 4 | వెల : 5/-



## కేసీఆర్‌తో సీఎం జగన్ భేటీ

**నేడు నందినగర్‌కు ఏపీ సీఎం**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కలవనున్నారు. సీఎం జగన్ గురువారం హైదరాబాద్ కు రానున్నారు. ఈ క్రమంలో బంజారాహిల్స్ నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను జగన్ కలిసి పరామర్శించనున్నట్లు సమాచారం.

2లో



## 5 నుంచి సమ్మెకు వెళ్తాం

3లో

**ప్రభుత్వానికి ఆర్టీసీ అద్దె బస్సుల యాజమాన్యం హెచ్చరిక**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** ఆర్టీసీ అద్దె బస్సుల యాజమాన్యం సమ్మెకు సిద్ధమైంది. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించని పక్షంలో 5 నుంచి సమ్మెకు వెళ్తామని హెచ్చరించింది. అద్దె బస్సులకు నిర్వహించిన టెండర్లలో కూడా అద్దె బస్సుల యాజమానులు పాల్గొనలేదు.



## 12 నుంచి సెలవులు

4లో

- సంక్రాంతి హాలీడేస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఈ నెల 17వ తేదీ వరకూ సెలవు దినాలు



# తెలంగాణలో అమర్‌రాజా భారీ పెట్టుబడులు

- ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు
- సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ & మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ ు మొబిలిటీ (ంఖీఇడఓ) భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ మరియు మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ (ంఅఅ), లిథియం-అయాన్ బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్ లోని ఇ-పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ. 9,500 కోట్ల

మిగతా 3వ పేజీలో...



## హైదరాబాద్ ఎంపీగా రాజాసింగ్..?


**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** మరో మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగబోతున్నాయి. దీంతో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అదే జోష్‌ను లోక్‌సభ ఎన్నికల్లో కొనసాగించాలని భావిస్తోంది. ఈమేరకు బరిలో బలమైన అభ్యర్థులను నిలిపేందుకు యత్నిస్తోంది. ఇందుకు బీజేపీ, బీఆర్ఎస్‌లోని అభ్యర్థులతో సంప్రదింపులు జరుపుతోంది. మరోవైపు లోక్‌సభ నియోజకవర్గాలకు మంత్రులను ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవంతో చతికిల పడిన బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలనుకుంటోంది. దీంతో ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తోంది. అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో బలం పుజుకుంది. గతంలో ఒక ఎమ్మెల్యే ఉండగా, తాజాగా 8 మంది గెలిచారు. 19 మంది రెండో స్థానంలో

మిగతా 2వ పేజీలో...

## ఇంటర్ ఎగ్జామ్స్‌కు 10.59 లక్షల మంది

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** తెలంగాణలో ఇంటర్ పరీక్షా కేంద్రాల సంఖ్య ఈ ఏడాది పెరిగింది. ప్రస్తుత కేంద్రాలకు అదనంగా మరో 32 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా పరీక్షా కేంద్రాలను పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య గతేడాదితో పోల్చితే ఈసారి 30 వేలు అదనంగా పెరిగింది. గతేడాది ఇంటర్ పరీక్షలకు 1,480 పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 1,512 పరీక్షాకేంద్రాలను సిద్ధం చేయనున్నారు. ఈ ఏడాది మొత్తం 10,59,233 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఇప్పటివరకు 9,77,040 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. జనవరి 3 వరకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. విద్యార్థులు రూ. 2,500 ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చు. ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్

మిగతా 3వ పేజీలో...



**భారీగా ఐపీఎస్‌ల బదిలీలు** 3లో

**టీఎస్‌పీఎస్సీపై త్వరలో నిర్ణయం** 4లో

**కాంగ్రెస్ -420 బుక్‌లెట్ విడుదల** 3లో

## కేసీఆర్ ఆస్తులు బయటపెట్టాలి

**మావోయిస్టుల పేరిట లేఖ విడుదల**



**ములుగు, ప్రభాతసూర్యుడు :** ములుగు జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేర లేఖ విడుదల చేసారు. ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికై ఉద్యమించాలని, తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పాలని, ఉపాం కేసులను రద్దు చేసి ఎన్ఐయే దాడులను ఆపాలని డిమాండ్ చేసారు. ఎన్ కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలి సీపీఐ (మావోయిస్టు)పై, అనుబంధ ప్రజా సంఘాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయండి "ప్రజా పాలన" కార్యక్రమంలో- కాంగ్రెసు ప్రభుత్వాన్ని నిలదీయాలని జగన్ పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని, కాంగ్రెసు ప్రభుత్వం శ్వేత పత్రమంటూ ప్రకటించిందని, పదేళ్ల తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. వనరులను కొల్లగొట్టిన తెలంగాణ గత పాలకులు దొరతనాన్ని పునర్నిర్మించి వ్యవసాయ కులీల, పేదరైతుల, మధ్యతరగతి, ఉద్యోగ కార్మిక వర్గాలను కకలావికలం చేసారు. కాళేశ్వరం దోపిడీ, మిషన్ భగీరథ పైపుల ద్వారా అవినీతి. మేడిగడ్డ ప్రాజెక్టులో కోట్లాది రూపాయల ప్రజాధన దుర్వినియోగం ఇలా అంతటా ప్రజలను వంచించారని ఆయన విమర్శించారు. కేసీఆర్ కు అన్ని వేల కోట్లు ఆస్తు లెక్కడివి? హరీశ్ రావు ఏ శ్రమతో వేల కోట్ల ఆసామి అయ్యాడు? కేటీఆర్, కవిత సంతోష్ రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి? కాళేశ్వరం

మిగతా 3వ పేజీలో...

## మా ఇష్టంతోనే వచ్చాం..!

- ఎవరి బలవంతం లేదన్న మున్సిపల్ కౌన్సిలర్లు
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం లొల్లి
- వైఎం తాండా వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ గొడవ
- ఇరువర్గాల ఘర్షణ, పోలీసులు లాఠీచార్జీ



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీకి చైర్మన్‌గా ఉన్న బీఆర్ఎస్ నేత రాజేశ్వర రావుపై ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పొన్నగంటి మల్లయ్య వర్గం అవిశ్వాస తీర్మానం పెట్టింది. జమ్మికుంట మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులు ఉండగా ఇరువురికి 15 చొప్పున సమబలాలు ఉన్నాయి. వారిలో ఒక వర్గం కౌన్సిలర్లను షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు శివారులోని ఫామ్ హౌజ్లో విడిది చేశారు. కొత్తూరు మండలం వైఎం తండా శివారులోని ఓ ఫామ్ హౌజ్లో కాంగ్రెస్ వర్గానికి చెందిన కౌన్సిలర్లను దాచి ఉంచారని సమాచారం

మిగతా 2వ పేజీలో...

## షార్ట్‌కట్‌లో శంషాబాద్..

**మెట్రో రూట్ మారుతోంది**



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** హైదరాబాద్ మెట్రో రైల్వేపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మెట్రో లైన్ పొడిగింపు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రో మార్గం ప్రణాళికలపై అధికారులు ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎయిర్‌పోర్టుకు మెట్రోను రద్దు చేయటం లేదని ఇప్పటికే క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. పలు అంశాలను దృష్టిలో ఉంచుకుని వాటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నట్టు తెలిపారు. విమానాశ్రయానికి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే దూరం తగ్గించి మెట్రో నిర్మిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. బీహెచ్ఈఎల్ నుంచి ఎయిర్‌పోర్టుకు 32 కిలోమీటర్లు ఉంటుందన్న సీఎం రేవంత్.. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ఉంటుందని చెప్పారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద

మిగతా 3వ పేజీలో...


RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## భూదాన్ భూముల పరిరక్షణకు సహకరించాలి



**ఆందోజు రవీంద్ర చారి**

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని భూదాన్ భూముల పరిరక్షణకు సహకరించాలని సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి రాచకొండ సీపీ సుధీర్ బాబును కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఆందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ పానుగంటి పర్వతాలు సీపీ సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కబ్జాదారుల నుండి భూధాన్ భూమిని కాపాడి, గూడులేని పేదలకోసం అందించాలని పోరాటం చేస్తున్న సిపిఐ నాయకులపై కేసులు పెట్టకుండా, పేదలకు సహకరించాలని కోరారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, అనసూయ దంపతులను బుధవారం ఆయన స్వగృహంలో పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి.
- ప్రభాత సూర్యుడు, అబ్దుల్లాపూర్ మెట్



## తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్
- బడుగు బలహీన దళిత వర్గాల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే
- మహిళల హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా

**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ అధ్వర్యంలో ఘనంగా జరిగింది. సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, బ్రాహ్మణిజానికి, మనస్మృతికి, వ్యతిరేకంగా పోరాడి బడుగు, బలహీన,దళిత వర్గాల మహిళల కోసం పాఠశాల ఏర్పాటు చేసి విద్యను అందించిన మొట్టమొదటి భారతీయ మహిళ యోధురాలు సావిత్రిబాయి పూలే. కుల,మత, ప్రాంతం, వర్ణం, బేధం వివక్షకు, పితృసామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే పోరాటం మనకు స్ఫూర్తిదాయకం. ఆమె జీవితాన్ని నేటి యువతకు రేపటి సమాజానికి తెలియజేయాల్సిన అవ-సరం ఉందని, బాధ్యత కూడా మన అందరి మీద ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భర్తాకి రాజు, కట్ట గణేష్, నోముల వార్డ్ మెంబర్ చింతకింది విరేష్, నిట్టు మహేష్ ,గరిగే శేఖర్, బసవపురం పరమేష్, కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన టీపీసీసీ సభ్యుడు మర్రి నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల - ప్రభాత సూర్యుడు :** మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీలు అమలులో భాగంగా ప్రజల నుండి దరఖాస్తు పత్రాలను స్వీకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కౌన్సిలర్, మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని లబ్ధిదారులకు న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. ఇది ప్రజల ప్రభుత్వమని అర్హులైన ప్రజలందరికీ న్యాయం చేస్తానమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, నాయకులు పల్లె సాయి బాబా గౌడ్ , వెంకటయ్య, నరసింహ, జి శేఖర్ ,పల్సా రవీందర్, అధికారి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు యంజాల పరమేశ్వరి సంజీవ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా, సందేహాలేమైనా ఉంటే అధికారులు సహకరించాలని కోరారు.
- ప్రభాత సూర్యుడు - అబ్దుల్లాపూర్ మెట్



## డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రత్యేకంగా ప్రజాభవన్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

## మర్రి నిరంజన్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డిని మంగళవారం తన నివాసంలో ఎమ్ ఎన్ ఆర్ యువసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరము ఆనందాల సంవత్సరము కావాలని ప్రతి ఇంట సుఖ సంతోషాలతో ఉండాలని, ఆధ్యాత్మికంగా, వ్యక్తిగతంగా, విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ యువసేన నాయకులు ధనరాజ్, ధనంజయ్, శివ గౌడ్, నిఖిల్, భరత్, శ్రీశైలం యాదవ్, చందు, మధు, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ ఎంపీగా రాజాసింగ్..?

మొదటిపేజీ తరువాయి..

నిలిచారు. చాలా నియోజకవర్గాల్లో ఓట్ల శాతంమూ పెరిగింది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో మరింత పుంజుకోవాలని కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. తెలంగాణలో కీలకమైన లోక్‌సభ నియోజకవర్గం హైదరాబాద్. ఇది ఎంఐఎంకు కంచుకోట. దాదాపు 5 దశాబ్దాలుగా ఇక్కడి నుంచి ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ విజయం సాధిస్తున్నారు. కానీ, ఈసారి ఈ సీటును తన ఖాతాలో వేసుకోవాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగా ఈసారి హైదరాబాద్ ఎంపీగా రాజాసింగ్‌ను బరిలో దించాలని భావిస్తోంది. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలోని గోషామహల్ ఎమ్మెల్యేగా ఉన్న రాజాసింగ్‌ను నిలపడం ద్వారా.. హిందుత్వ వాదాన్ని బలంగా తెలంగాణలో క్షేత్రస్థాయికి తీసుకెళ్లవచ్చనేది బీజేపీ వ్యూహం. మరోవైపు ఎంఐఎంతో దోస్తీకి యత్నిస్తున్న అధికార కాంగ్రెస్‌తోపాటు ఎంఐఎంకు ఒకేసారి చెక్ పెట్టవచ్చని కమలం పార్టీ ప్లాన్‌గా కనిపిస్తోంది. హైదరాబాద్ అంటేనే పాతబస్తీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పాత బస్తీలోని మూడు నియోజకవర్గాల్లో బీజేపీ రెండో స్థానంలో నిలిచింది. ఒక స్థానంలో విజయం సాధించింది. మొత్త ఏడు నియోజకవర్గాల్లో నాలుగింటిలో బీజేపీ బలం అనూహ్యంగా పెరిగింది. ఇది కూడా తమకు లాభిస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అగ్రెసివ్ హిందుత్వ వాది అయిన రాజాసింగ్‌ను హైదరాబాద్ బరిలో నిలపడం ద్వారా ఎంఐఎం కంచుకోటను బద్దలు కొట్టాలన్నది మోదీ వ్యూహంగా కనిపిస్తోంది. పాతబస్తీ కేంద్రంగా రాజకీయాలు చేస్తున్న ఎంఐఎం.. ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్, పశ్చిమ బెంగాల్, గోవా, హరియాణా, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పనోటీ చేసి మెరుగైన ఓట్లు సీట్లు సాధించింది. దీంతో ఎంఐఎంకు చెక్ పెట్టాలన్న లక్ష్యంతో మోదీ అడుగులు వేస్తున్నారు.

తెలంగాణలో గతంలో ఎంఐఎంపై బలమైన అభ్యర్థిని నిలిపేందుకు ఏ పార్టీలు ప్రయత్నించలేదు. ముఖ్యంగా అధికార పార్టీలన్నీ ఎంఐఎంను ఫ్రెండ్లీ పార్టీగా చూశాయి. దీంతో ఎంఐఎంకు పాత బస్తీపై పట్టు సడలడం లేదు. హైదరాబాద్ లోక్‌సభ సీటు ఎంఐఎందే అన్న భావన ఏర్పాడింది. కానీ దీనిని మార్చాలని కమలం భావిస్తోంది. గత చరిత్రకు భిన్నంగా.. బలమైన రాజీసింగ్‌ను ఎంఐఎం అభ్యర్థి అసద్‌పై పోటీకి పట్టి నెగ్గడంలో కిక్కే వేరుగా ఉంటుంది అన్న ఆలోచన చేస్తోంది. ప్రస్తుతం హిందుత్వ వాదాన్ని బలంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. ఉత్తర భారతదేశంతోపాటు దక్షిణాదిన కూడా హిందుత్వ వాదం బలపడుతోంది. ఇదే సయంలో అయోధ్య రామ మందిరం ప్రారంభం కాబోతోంది. ఈతరుణంలో హిందుత్వ ఎజెండాతోనే దేశంలో మూడోసారి అధికారంలోకి రావాలని మోదీ భావిస్తున్నారు. అందుకే బలమైన, కరుడుగట్టి హిందుత్వ వాది అయిన రాజాసింగ్‌ను హైదరాబాద్ బరిలో నిలపాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది.

## మా ఇష్టంతోనే వచ్చాం..!

మొదటిపేజీ తరువాయి..

అందడంతో.. వారిని తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు అక్కడికి వచ్చారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఫామ్ హౌజ్ వద్దకు చేరుకుని వాదులాటకు దిగారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య బాహాబాహీ చోటుచేసుకుని ఘర్షణ పడ్డారు. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఘర్షణ పడుతున్న ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ వ్యవహారంలో ఇక్కడ విడిది చేసిన కౌన్సిలర్లు మాత్రం తమ ఇష్టా పూర్వకంగా వచ్చాం ఎవరి బలవంతం లేదని చెప్పడంతో సీన్ క్లైమాక్స్ కు చేరుకుంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడడానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కొత్తూరు చేరుకున్నారు..

## కేసీఆర్‌తో సీఎం జగన్ భేటీ

### నేడు నందినగర్‌కు ఏపీ సీఎం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కలవనున్నారు. సీఎం జగన్ గురువారం హైదరాబాద్ కు రానున్నారు. ఈ క్రమంలో బంజారాహిల్స్ నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను జగన్ కలిసి పరామర్శించనున్నట్లు సమాచారం. కాగా, కేసీఆర్ ఇటీవలే తన ఫామ్‌హౌస్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్‌కు వైద్యులు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్.. కేసీఆర్‌ను పరామర్శించనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ అధినేత ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీయనున్నట్లు సంబంధిత వర్గాల నుంచి సమాచారం.

## ప్రజా సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**సంగారెడ్డి, ప్రభాతసూర్యుడు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో నూతన సంక్షేమ పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని డిఆర్‌డిఓ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ గడ్డం బాలమణి ,ఎంపిటిసి గడ్డం శ్రీశైలం , ఎంపీఓ హరి శంకర్ గౌడ్, జడ్పిటిసి సుప్రజ, ఎంపీపీ సుష్మ శ్రీ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కిలాడీ అరెస్ట్



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** రోడ్డు మీద వెళ్లే వారిని లిఫ్ట్ అడగడం, వాహనంలో ఎక్కిన తర్వాత రేప్ చేసేందుకు ట్రై చేశావు అంటూ ఫిర్యాదు చేస్తా అని బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్న మహిళ ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. సదరు మహిళ తాను అడ్వకేట్ అని, తనకు అన్ని సెక్షన్లు తెలుసు అంటూ దబాయింపులు చేసేది. జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ నుంచి కేబీఆర్ పార్క్ దాకా కారులో ఎక్కుతుంది. తరువాత బట్టలు చించుకుని రేప్ కేసు పెడతా అంటూ అల్లరి చేస్తోంది. దీంతో బాధిత డ్రైవర్ పరమానంద.. జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. సెక్షన్ 389 సెక్షన్ కింద కిలేడీ సయీదా నయీమా సుల్తానా(32)ను జూబ్లీ హిల్స్ పోలీసులు అరెస్ట్ చేసారు. కిలాడీ లేడీ మీద నగర వ్యాప్తంగా పలు స్టేషన్లలో 17 కేసులు వున్నట్లు పోలీసులు గుర్తించారు. కిలాడీ లేడీ వద్ద వందలాది కేసులకు సంబంధించిన కేస్ స్టడీస్ వివరాలు లభించాయి. వాటిని అడ్డుపెట్టుకుని ప్రతి కేసులో ఎలాంటి శిక్ష పడుతుంది అని బాధితులను ఆమె బెదిరిస్తుంది. పలువురు అమాయకుల మీద కిలాడీ లేడీ కేసులు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడయింది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# 12 నుంచి సెలవులు

**సంక్రాంతి హాలీడేస్ ప్రకటించిన ప్రభుత్వం**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :** రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరు రోజులు సెలవులు ప్రకటించింది. జనవరి 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ సెలవులు ఉంటాయని వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యాడైరెక్టరేట్ ప్రకటన విడుదల చేసింది. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని పాఠశాలలకు ఈ సంక్రాంతి సెలవులు వర్తిస్తాయని పేర్కొంది.జనవరి 12వ తేదీన సెలవులు ప్రారంభం కానున్నాయి. 13వ తేదీన రెండో శనివారం కావడంతో పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇక 14 ఆదివారం భోగి పండుగ వచ్చింది. 15వ తేదీన సంక్రాంతి కాగా, 16న కనుమ పండుగ ఉంది. ఇక 17వ తేదీన ప్రభుత్వం పాఠశాలలకు అదనంగా సెలవు ఇచ్చింది.



మొత్తం ఆరు రోజులు విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. 18వ తేదీన అన్ని విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకోనున్నట్లు ప్రకటనలో వెల్లడించింది.

# సౌత్‌లో బలానికి కమలం వ్యూహాలు

బీజేపీ అంటే ఉత్తరాది పార్టీ అనే ముద్ర పడిపోయింది. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే తేలింది. అందుకే, దక్షిణాది నుంచి పోటీ చేయాలనే ప్రతిపాదనకు ఆర్ఎస్ఎస్ కూడా అంగీకరించినట్టు చెబుతున్నారు. అందుకు తమిళనాడునే ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ కొత్త భవనంలో ప్రధాని మోదీ ఓ రాజదండాన్ని పట్టుకొచ్చి పెట్టారు. అది చోళరాజ వంశీయుల చరిత్రకు అద్దం పట్టే రాజదండం. వారణాసిలో తమిళ-కాశీ సంఘం ఉత్సవాలు జరిగాయి. మామూలుగా కాదు.. నెల రోజులపాటు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని. వారణాసి.. ప్రస్తుతం ప్రధాని మోదీ నియోజకవర్గం. మొన్నామధ్య తమిళనాడులో పర్యటించిన హోంమంత్రి అమిత్ షా.. ఓ కీలక వ్యాఖ్య చేశారు. ఏదో ఒక రోజు భారత ప్రధానిగా తమిళుడిని చూడాలని ఉందని కామెంట్ చేశారు. ఇవన్నీ ఏం చెబుతున్నాయి? ఏ సిగ్నల్స్ పంపుతున్నాయి? వీటన్నింటిని డీకోడ్ చేస్తే తేలేది ఒక్కటే. ఈసారి దక్షిణాది నుంచి ప్రధాని మోదీ పోటీ చేయాలనుకుంటున్నారని. దక్షిణాదిపై, అందులోనూ తమిళనాడుపై ప్రధాని మోదీ ఫోకస్ ఇప్పటిది కాదు.. కొన్నాళ్ల నుంచే ఉందని ఈ చర్యలన్నీ చెబుతున్నాయి. అంటే, చాలా ప్లాన్డ్‌గా తమిళనాడుకు సంబంధించిన వ్యవహారాలు చేస్తూ వస్తోంది బీజేపీ. ఈమధ్య తమిళనాడుకు ఎక్కువగా వస్తున్న ప్రధాని.. వీలైనప్పుడల్లా తమిళంలో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. పైగా తమిళ ప్రధాని అనే అమిత్‌షా మాటలకు మరో అర్థాన్ని వెతుకుతున్నారు. మోదీ ఈసారి తమిళనాడు నుంచి పోటీ చేయబోతున్నారని, అక్కడ ఎంపీగా గెలిస్తే తమిళనాడు ఎంపీనే పీఎం అయినట్టు, తమిళుడే ప్రధాని అయ్యారనే ఫీలింగ్ ఉంటుందని చెబుతున్నారు. ఈ యాంగిల్ అసలు ఎవరూ ఊహించనిది కూడాసరే.. తమిళనాడు నుంచే పోటీ చేయాలనుకుంటే ఏ నియోజకవర్గం ఎంచుకుంటారు? రామేశ్వర క్షేత్రం ఉన్న రామనాథపురం నుంచి లోక్‌సభకు పోటీచేయొచ్చనేది బీజేపీలో జరుగుతున్న ప్రచారం. ఇప్పటికే, కాశీ ఎంపీగా ఉన్నారు. కాశీ-రామేశ్వరం మధ్య ఎలాంటి బాండింగ్ ఉంటుందో అందరికీ తెలుసు. అందుకే, ఈ నియోజకవర్గం ఎంచుకోబోతున్నారని చెబుతున్నారు. పైగా రామేశ్వరం నుంచి పోటీ చేస్తే బీజేపీకి మంచి జోష్ వస్తుంది. కాశీ-రామేశ్వరం, రాముడి సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. పైగా దక్షిణాదిన ఈ ప్రభావం చాలా ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు. అయితే, రామనాథపురంలో ముస్లింలు ఎక్కువగా ఉంటారు. బీజేపీ అంతర్గతంగా చేసిన ఓ సర్వేలో.. రామనాథపురంలో బీజేపీకి ఆశించిన స్థాయిలో బలం లేదని తేలింది. మరీ ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీకి లీడర్‌షిప్ లేకపోవడం అతిపెద్ద సమస్యగా చెబుతున్నారు. పైగా రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి చెందిన నేత ఎంపీగా ఉన్నారు. ఈ పార్టీకి డీఎంకే సపోర్ట్ చేస్తోంది. సో, రామనాథపురం అంత ఈజీ కాదన్న ప్రచారం జరుగుతోంది.రామేశ్వరం కాకపోయినా.. తమిళనాడులోనే మోదీకి మరో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి కన్యాకుమారి, మరొకటి కోయంబత్తూర్. ఆల్రెడీ.. కన్యాకుమారి ఎంపీ పొన్ రాధాకృష్ణన్, కోయంబత్తూర్ ఎంపీ సీపీ రాధాకృష్ణన్ బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలే. 2019 ఎన్నికల్లో ఈ రెండు స్థానాలను గెలిచింది బీజేపీ. దీంతో ఈ రెండిట్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తే.. కచ్చితంగా గెలుస్తారనే రిపోర్ట్స్ అందాయి. దక్షిణాది అంటే తమిళనాడు ఒక్కటే కాదు.. మొత్తం ఐదు రాష్ట్రాలు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, కేరళ కూడా ఉన్నాయి. తెలంగాణలో మోదీ పోటీ చేస్తే.. గెలవగలిగే స్థానాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ లాంటి స్థానాలున్నాయి. అయితే, ఈ లిస్టులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియోజకవర్గం సికింద్రాబాద్ కూడా వినిపిస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే విశాఖపట్నం కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తే మోదీ గెలుపు ఖాయమే. కాకపోతే, పోటీ చేసేందుకు మరిన్ని ఆప్షన్స్ వెతుకుతున్నారు. కర్నాటకలో బీజేపీకి బలం ఉంది. ఈమధ్య జేడీఎస్‌తోనూ పొత్తు పెట్టుకుంది. కాకపోతే, గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత కర్నాటక నుంచి పోటీ చేయాలన్న ప్లాన్ మారిందని చెబుతున్నారు. ఇక మిగిలింది కేరళ మాత్రమే. బీజేపీ చేసిన సర్వేల్లో కేరళలో పోటీ అంత ఈజీ కాదని తేలింది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలో గెలుపు సాధ్యమైనంత తేలిగ్గా కేరళలో ఉండదని చెబుతున్నారు. అందుకే, కేరళను ఇప్పుడప్పుడే టచ్ చేయకపోవచ్చంటున్నారు.ప్రధాని మోదీ దక్షిణాది నుంచి పోటీ ఎందుకు? సింపుల్.. వచ్చే ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లు సాధించాలనుకుంటోంది బీజేపీ. ఇది సాధ్యం కావాలంటే దక్షిణాదిన ఎక్కువ సీట్లు గెలవాల్సిందే. పైగా సౌత్‌లో బీజేపీ చాలా బలహీనంగా కనిపిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలదే బలం. కర్నాటకలో కాంగ్రెస్, కేరళలో లెఫ్ట్ బలంగా ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బలం ఎక్కువే. అంటే.. ఐదు రాష్ట్రాల్లో ఏ ఒక్క స్టేట్‌లోనూ పట్టు చిక్కడం లేదు బీజేపీకి. అందుకే, ఈసారి దక్షిణాది నుంచే కనీసం వంద సీట్లు గెలవాలనే ప్లాన్‌లో ఉంది. ఒకవేళ, ఉత్తరాదిన సీట్లు తగ్గినా.. వాటిని సౌత్ స్టేట్స్ నుంచి కవర్ చేసుకోవచ్చనేది మరో ప్లాన్. 2019 ఎన్నికల్లో బీజేపీ గెలిచిన 303 సీట్లలో.. దక్షిణాది నుంచి ఉన్నవి కేవలం 29 సీట్లు మాత్రమే. కర్నాటక తప్ప ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి ఆశించిన ఫలితాలు రాలేదు. పైగా బీజేపీకి మిత్రులు దూరం అవుతున్నారు. ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే వెళ్లిపోయింది. అందుకే, తెలంగాణ, కేరళ, లేదా తమిళనాడులో పోటీకి ప్రయత్నిస్తున్నారు ప్రధాని మోదీ. బీజేపీ టెంపుల్ పాలిటిక్స్ కూడా ఇందులో భాగమేనంటున్నారు. అయోధ్య రామాలయంతో ఓ ఇమేజ్ బిల్డప్ చేయాలనుకుంటు న్నారు. పైగా రామేశ్వరానికి రాముడికి ఉన్న బంధం యుగాల నాటిది. దాన్నే ఓట్లుగా మలుచుకోవాలనుకుంటోంది బీజేపీ. అటు కేరళలో శబరిమల భక్తులకు సౌకర్యాలు కల్పించకపోవడాన్ని కూడా బీజేపీనే హైలెట్ చేస్తోందిసౌత్‌లో నేరుగా ప్రధాని మోదీ పోటీ చేస్తే.. ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఏమాత్రం ఓటింగ్ శాతం లేని తమిళనాడు లాంటి రాష్ట్రాల నుంచి పోటీ చేస్తే.. మొత్తం దక్షిణాదిలోనే బీజేపీకి ఊపు తీసుకురావచ్చన్నది ప్లాన్. మరి ఈ ప్రణాళిక ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# చర్లపల్లిలో పేలుడు..ఒకరు మృతి

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
చర్లపల్లి పారిశ్రామిక వాడ సమీపంలోని బీఎన్‌రెడ్డినగర్‌లో ఓ పాత కెమికల్ గోడౌన్‌ను క్లీన్ చేస్తుండగా పేలుడు సంభవించింది. ఒకరు అక్కడిక్కడే దుర్మరణం చెందగా, మరో ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.చర్లపల్లి బీఎన్‌రెడ్డినగర్‌లో గత మూడేళ్లుగా మూతబడిన ఓ కెమికల్ గోడౌన్‌ను తిరిగి పునరుద్ధరించడానికి గత రెండు రోజులుగా నలుగురు కూలీలతో గోడౌన్‌యజమాని శంకర్ క్లీన్ చేయిస్తున్నాడు. చర్లపల్లికి చెందిన నర్సింహ్మాచారి , వెంకటయ్య , బాలాజీనగర్‌కు చెందిన తండ్రి కొడుకులు అయిన జహంగీర్ , ఎజాజ్ ఇందులో క్లీనింగ్ పనులు చేస్తున్నారు. అనంతరం గోడౌన్‌కుపెయింటింగ్ వేయాల్సి ఉంది. గోడౌన్‌లో నిలవ ఉన్న డ్రమ్ములను బయటకు తీసుకువెళ్తుండగా అందులో ఉన్న కెమికల్ ప్రభావంతో ఒక్కసారిగా పేలింది.నర్సింహ్మాచారి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఎజాజ్,వెంకటయ్య, జహంగీర్ తీవ్ర గాయాలపాలయ్యారు.




# మేడారంలో ముందస్తు మొక్కులు

- **భారీగా తరలివస్తున్న భక్తులు**
- **వనదేవతలకు మొక్కు చెల్లింపులు**

**ములుగు, ప్రభాతసూర్యుడు :**
ప్రతి రెండు సంవత్సరాలకోసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజున గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం అవుతుంది. నాలుగు రోజులపాటు మేడారం జాతర ఘనంగా కొనసాగుతుంది. ఈ ఏడాది మేడారం జాతర ఫిబ్రవరి 21వ తేదీన మొదలై 24వ తేదీన ముగియనుంది. అయితే జాతర సమయంలో కాకుండా భక్తులు ముందే తరలివచ్చి వనదేవతలకు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు.ములుగు జిల్లా లోని మేడారం అభయారణ్యంలో ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరిగే వనదేవతల జాతర ఘనంగా జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 21నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు మేడారం కుగ్రామం కాస్త గిరిజన కుంభమేళను తలపించనుంది. నాలుగు రోజుల పాటు జరిగే పనదేవతల జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో మహారాష్ట్ర చత్తీస్గడ్ జార్ఖండ్ నుండి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు. సుమారు కోటి మంది భక్తులు తరలిరావడంతో నాలుగు రోజులపాటు మేడారం జనసంద్రంగా మారుతుంది. ముందస్తుగా మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు..జాతర సమయంలో గిరిజన దేవతలకు మొక్కులు చెల్లించుకోవడం ఇబ్బంది అనుకున్న భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సమయంలో గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకోవడం, మేడారంలో విడిది చేయడం కష్టం అనుకున్న భక్తులు సుమారు రెండు నెలల సమయానికి ముందుగానే తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సమయంలో గద్దల పైకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు జనం కిక్కిరిసి లైన్లలో గంటలు తరబడి నిలబడాల్సి వస్తుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని భక్తులు ముందుగానే తరలివచ్చి అమ్మవార్ల మొక్కులు చెల్లించుకుంటున్నామని భక్తులు చెప్పారు.వనదేవతల జాతర ఈసారి బుధవారం రోజున ప్రారంభమై నాలుగో రోజు శనివారం వరకు కొనసాగుతుంది. అమ్మవార్లకు బుధవారం, ఆదివారం పవిత్ర రోజులుగా భావించే భక్తులు ముందస్తు మొక్కుల్లో భాగంగా ఆదివారం, బుధవారం రోజుల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ప్రస్తుతం ఆదివారం, సోమవారం నూతన సంవత్సరం రెండు రోజులు సెలవులు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో మేడారానికి తరలివస్తున్నారు. జాతర సమయంలో భక్తుల రద్దీతో పాటు కరోనా మరోసారి విజృంభిస్తుండడంతో జాతర సమయంలో కరోనా వ్యాప్తి చెందుతుందనే భయంతో ముందుగానే వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నామని మరి కొంత మంది భక్తులు చెబుతున్నారు. గత 15 రోజులుగా బుధ, ఆదివారాలతో పాటు సెలవు రోజుల్లో రోజుకు లక్ష మంది భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.

# టీఎస్‌పీఎస్సీపై త్వరలో నిర్ణయం

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెలంగాణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ల రిలీజ్ కోసం అభ్యర్థులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. టీఎస్పీఎస్సీ ని కాంగ్రెస్ ప్రక్షాళన చేయనుందన్న ఓవైపు భారీ ఎత్తున సాగుతోంది. ఇదే సమయంలో టీఎస్పీఎస్సీ లోని కీలక పదవుల్లో ఉన్నవారు ఇప్పటికే రాజీనామాలు చేశారు. అయితే ఈ రాజీనామాలను గవర్నర్ తమిళిసై ఆమోదించలేదు. ఇటీవలే తమిళిసైని సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. తమిళిసైతో రాజీనామాల ఆమోదంతో పాటు యాఖూఅపైనే ప్రధానంగా చర్చించినట్టు సమాచారం. ఇదే సమయంలో టీఎస్పీఎస్సీపై రేవంత్‌రెడ్డి రివ్యూ పెట్టారు. సచివాలయంలో టీఎస్పీఎస్సీపై కీలక సమీక్ష నిర్వహిస్తున్నారు టీఎస్పీఎస్సీ ఛైర్మన్, పలువురు సభ్యులు రాజీనామాలపై ప్రధానంగా చర్చ జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. అటు వాయిదా పడ్డ పరీక్షలు, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నోటిఫికేషన్లు సహా పలు అంశాలపై ఈ రివ్యూ మీటింగ్‌లోనే రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.టీఎస్పీఎస్సీ పరీక్షలపై రేవంత్ రెడ్డి గత డిసెంబర్ 27న కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వోద్యోగాలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తామని స్పష్టంచేశారు. టీఎస్పీఎస్సీకి కొత్త ఛైర్మన్, సభ్యుల నియామకం జరగగానే నియామకాల ప్రక్రియను అత్యంత వేగంగా, పారదర్శకంగా చేపడతామని భరోసా ఇచ్చారు. 2024 డిసెంబరు 9లోగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. తెలంగాణ నిరుద్యోగ యువత ఆందోళన చెందవద్దని కోరారు. ఛైర్మన్, సభ్యుల రాజీనామాను గవర్నర్ ఆమోదించిన వెంటనే పారదర్శకంగా కొత్త బోర్డును నియమిస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నియామకాలు జరుగుతాయని, యువత ఆందోళన చెందవద్దని కోరారు. ఫిబ్రవరి ఒకటి నాటికి గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది.



# హిందూ దేవుళ్లంటే చులకన

**బీజేపీ ఎంపీ బండి సంజయ్**

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
అయోధ్యలో ఈనెల 22న అంగరంగ వైభవంగా జరగబోయే రామ మందిర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వివాదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అందులో భాగంగా 500 ఏళ్లపాటు ఖురాన్ చదివిన ప్రదేశం మనకు కాకుండా పోతుంటే మీ గుండెల్లో బాధ లేదా? అంటూ ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను ఈరోజు ఉదయం కరీంనగర్ లోని చైతన్యపురిలో ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి ఇండ్లకు వెళ్లి స్వయంగా శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే దివ్యమైన, భవ్యమైన రామమందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు ఆరోజు సాయంత్రం ప్రతి హిందువు తమ తమ ఇండ్లల్లో దీపాలు వెలిగించాలని కోరారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందిస్తూ.. "దేశవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు సైతం రామ మందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించిన దాఖలాల్లేవు. రాజకీయాలకు అతీతంగా రామ మం దిర నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఒక్క హిందువు తమ వంతు సాయం చేసి అద్భుతమైన రామ మందిరాన్ని నిర్మించుకున్నారు. ఈనెల 22న జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. దీనిని జీర్ణించుకోలేని ఒవైసీ ఈ కార్యక్రమాన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని పేర్కొన్నారు. "ముస్లిం సమాజంపై ఎంఐఎం క్రమక్రమంగా పట్టు కోల్పోతోంది. సుప్రీం కోర్టు తీర్పును కొందరు ముస్లిం మత పెద్దలు మద్దతిస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఒవైసీ ఎంఐఎం పార్టీ స్వలాభం కోసం యువతను రెచ్చగొడుతున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ



కార్యక్రమం బీజేపీకి సంబంధించినది కాదనే విషయాన్ని ఒవైసీ గుర్తుంచుకోవాలని అన్నారు. "దేశ అత్యు న్నత న్యాయ స్థానం తీర్పును వ్యతిరేకించేలా ఒవైసీ వ్యాఖ్యానించడం సిగ్గు చేటు. ఎంఐఎం నేతలకు కోర్టులు, చట్టాలు, దేశం, దేశభక్తులు, హిందూ సమాజం, హిందూ దేవుళ్లంటే గౌరవం లేదు. చుల కన భావంతో చూసే దుర్మార్గమైన పార్టీ. ఎంఐఎం వంటి పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215